# న్యాయ సేవలు ఉచితంగా సద్వినియోగం చేసుకోండి

**- జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్**

**- తొర్రూర్ కోర్టు ఆవరణలో ఘనంగా**

**'లీగల్ సర్వీసెస్ డే' వేడుకలు**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సొంబ పస్తం), నవంబర్7:** జాతీయ న్యాయ సేవల దినోత్సవం (నవంబర్ 9) సందర్భంగా, సెలవులను దృష్టిలో ఉంచుకుని తొర్రూర్ కోర్టు ఆవరణలో బుధవారం 'లీగల్ సర్వీసెస్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక జూనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ధీరజ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. **పేదలు,మహిళలు ఉచిత సేవలు పొందాలి:** దేశంలో ప్రతి పౌరుడికి న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో న్యాయసేవాధికార సంస్థలు అహర్నిశలు కృషి చేస్తున్నాయని జడ్జి ధీరజ్ కుమార్ తెలిపారు.ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు,మహిళలు, వికలాంగులు, వృద్ధులు ఇతర అర్హత గల



వర్గాలకు ఈ సంస్థ ఉచితంగా న్యాయ సేవలను అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ విలువైన సేవలను గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. **లోక్ అదాలత్‌తో కేసులకు ముగింపు పలకండి:**ఈ సందర్భంగా జడ్జి ధీరజ్



కుమార్ ఈ నెలలో నిర్వహించబోయే మెగా లోక్ అదాలత్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.రాజీపడదగ్గ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల అనవసర కోర్టు ఖర్చులు, సమయం వృథా కాకుండా ఉంటుందని, తద్వారా కక్షిదారులు ప్రశాంతమైన జీవనం గడపవచ్చని పిలుపునిచ్చారు.తక్షణమే కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ లింగాల శ్రీనివాస్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్కే ఘణపురం, ట్రెసరర్ మాదగాని నాగరాజులతో పాటు న్యాయవాదులు వల్ల ఐలోని, బానోత్ లాలు, తొనుకునూరి సైదులు, మంగళపల్లి యాకేందర్, తలారి గౌస్, రమేష్, కోర్టు సిబ్బంది, పోలీసులు, పెద్ద సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.